నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
RNI - TELTEL/2023/87644

సంచిక : 190 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 20-10-2025 | పేజీలు -8 | వెల: రూ. 5.00


## నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

తిమిరము తొలగించు దీపము వెలిగించ,
వంచనలును తొలుగు మంచి పంచ,
మనిషితీరు వలన మహిలోన మహిమలు
కానవచ్చు వినుము కల్లగాదు

మీ
నలమాసు విజయప్రసాద్
తెలుగు బోధకులు ,కవి




పాఠకులకు
ప్రకటన కర్తలకు
ఏజెంట్లకు
దీపావళి శుభాకాంక్షలు

నేడు దీపావళి సందర్భంగా పత్రిక కార్యాలయానికి సెలవు. కావున రేపు (మంగళవారం )పత్రిక వెలువడదు. పునర్దర్శనం బుధవారం



# భూ సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం

**ధరణి అక్రమాల వల్లే గత ప్రభుత్వం ఓడిపోయింది**

- జీపీవో, ప్రయివేట్ లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకం అందులో భాగమే
- భూసర్వేలో నిజాయితీగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేండి
- సర్వేయర్లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం
- 3,456 మందికి నియామక పత్రాలు అందజేత

హైదరాబాద్అక్టోబర్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్): భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో శిక్షణ పొందిన 3,456 మంది ప్రయివేట్ లైసెన్స్‌డ్ సర్వేయర్లకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజుల కాలం నుంచి నేటి వరకు భూమి మీద ఆధిపత్యం కోసం యుద్ధాలు -మిగతా 2 లో

# సత్ప్రవర్తనలో కేరళ ముందంజ

- బిజెపి పాలిత గుజరాత్, ఉత్తరప్రదేశ్ వెనుకబాటు
- ఇండియా టుడే సర్వేలో వెల్లడి

తిరువనంతపురం

దేశవ్యాప్తంగా పౌరుల వైఖరులు, ప్రవర్తన (బిహేవియర్)ను అంచనా వేయడానికి ఇండియా టుడే నిర్వహించిన మొట్టమొదటి జాతీయ ప్రవర్తనా సూచికలో కేరళ అగ్రస్థానంలో నిలిచింది. ఈ రకమైన మొట్టమొదటి సామాజిక బేరోమీటర్ అయిన ఈ సర్వే నిర్వహించారు. నాలుగు అంశాల ఆధారంగా రాష్ట్రాలను అంచనా వేసింది. పౌర ప్రవర్తన, ప్రజా భద్రత, లింగ వైఖరులు , వైవిధ్యం, వివక్షత, భారతదేశం అభివృద్ధి చెందుతున్న సామాజిక నిర్మాణంపై వివరణాత్మక సర్వే నిర్వహించింది. కేరళ మొత్తం మీద అగ్రస్థానంలో నిలిచింది, రెండు, మూడు స్థానాల్లో తమిళనాడు, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర నాల్గవ స్థానంలో ఉన్నాయి. మరోవైపు, ఉత్తరప్రదేశ్, పంజాబ్, మధ్యప్రదేశ్ అత్యల్ప ర్యాంక్ పొందిన రాష్ట్రాలుగా నిలిచాయి. పౌర అవగాహన, సామాజిక బాధ్యతకు శ్రద్ధ అవసరమయ్యే ప్రాంతాలకు ప్రాధాన్యతనిచ్చింది. నియమాలకు కట్టుబడి ఉండటం, సమాజ భాగస్వామ్యం , సామాజిక బాధ్యతను కొలిచే పౌర ప్రవర్తన విభాగంలో, -మిగతా 2 లో

# పాక్- అఫ్ఘాన్ మధ్య ఉద్రిక్తతలకు తెర..

- తక్షణమే కాల్పుల విరమణకు ఇరుదేశాలు ఓకే



న్యూఢిల్లీ: అఫ్ఘానిస్థాన్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలకు తెరపడింది. ఇరు మధ్య జరిగిన శాంతి చర్చలు ఫలించాయి. ఖతార్, టర్కీ మధ్యవర్తిత్వంలో దోహా వేదికగా జరిగిన చర్చల్లో తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈమేరకు ఖతార్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటన విడుదల చేసింది. రెండు దఫాలుగా జరిగిన ఈ చర్చల్లో శాశ్వత శాంతి, స్థిరత్వం కోసం ఇరుదేశాలు తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయని పేర్కొంది. ఈ చర్చల్లో ఇరుదేశాలకు చెందిన రక్షణ మంత్రులు పాల్గొన్నారని తెలిపింది.కాగా, ఇరు దేశాల మధ్య కుదిరిన 48 గంటల తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడుస్తూ అఫ్ఘనిస్థాన్‌పై పాక్ శుక్రవారం అర్ధరాత్రి వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడిలో ముగ్గురు స్థానిక క్రికెటర్లు సహా 10 మంది ప్రాణాలు -మిగతా 2 లో

# జేఈఈ మెయిన్ 2026 షెడ్యూల్ విడుదల

- జనవరి 21-30 వరకు మొదటి సెషన్
- ఏప్రిల్ 1-10 వరకు రెండవ సెషన్




న్యూఢిల్లీ, అక్టోబర్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్): దేశంలోని ఐఐటీలు, ప్రతిష్టాత్మక ఇంజనీరింగ్ సంస్థల్లో ప్రవేశం కోసం నిర్వహించే జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష జేఈఈ మెయిన్ 2026 షెడ్యూల్ విడుదలైంది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ఆదివారం తెలిపిన వివరాల ప్రకారం సెషన్ 1 పరీక్షలు వచ్చే ఏడాది జనవరి 21 నుంచి 30 వరకు, సెషన్ 2 ఏప్రిల్ 1 నుంచి 10 వరకు -మిగతా 2 లో




# మేధోమథనానికి వేదికగా విశాఖ

- మానవ వనరులే మన మూలధనం
- సిఐఐ సదస్సుపై సమీక్షలో సిఎం చంద్రబాబు

అమరావతి బ్యూరో : విశాఖలో నవంబరు 14, 15 తేదీల్లో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సులో పెట్టుబడులతో పాటు పాజిటివ్ పాలసీ మేకింగ్, వివిధ అంశాలపై మేధోమథనం, నాలెడ్జ్ షేరింగ్‌పై చర్చలు జరిగేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఉండవల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో విశాఖ భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సిఐఐ ప్రతినిధులు, వివిధ -మిగతా 2 లో

# రైతుల తిప్పలు కనిపిస్తలేవా రేవంత్?

**దళారుల చేతుల్లో నిరంతరం మోసపోతున్న అన్నదాతలు**



- ఎకరానికి రూ.10 వేల నష్టం
- సీఎంకు రైతులపై సోయి లేదు
- ప్రతిపక్షాలను తిట్టడమే రేవంత్ పని
- మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం
- కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని డిమాండ్

చిన్నకోడూరు, అక్టోబర్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బూతులు, తిట్లపై ఉన్న సోయి రైతుల మీద లేదని మాజీమంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మాచాపూర్‌లో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రతో కలిసి ఆదివారం మొకజొన్నను పరిశీలించారు. అనంతరం రైతుతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధిక వర్షాల కారణంగా పత్తి రైతులు ఇప్పటికే నష్టపోయారని, ప్రభుత్వం పత్తిని కొనగోలు చేయకపోవడంతో -మిగతా 2 లో




# ట్రంప్‌పై వెల్లువెత్తిన ప్రజాగ్రహం

- మాకు రాజులెవరూ లేరు
- అమెరికాలోని 50 రాష్ట్రాలు, 2,500కి పైగా నగరాల్లో ఆందోళనలు
- ప్రపంచవ్యాప్తంగా మిన్నంటిన నిరసనలు
- లక్షలాదిగా వీధుల్లోకి వచ్చిన ప్రజలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్): అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌పై ఆ దేశ ప్రజలు పోరాటం చేస్తున్నారు. 'నో కింగ్స్' నినాదంతో తమకు రాజులెవరూ లేరనీ, తాము సేవకులం కాదంటూ వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారు. అమెరికాలోని 50 రాష్ట్రాలు, 2,500కి పైగా నగరాల్లో ఈ నిరసనలు జరుగుతున్నాయి. ప్రజలు స్వచ్ఛందంగా వీధుల్లోకి వచ్చి, ట్రంప్‌నకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. అమెరికా రాజధాని వాషింగ్టన్ నుంచి న్యూయార్క్ -మిగతా 2 లో

# ఢిల్లీ పేరు 'ఇంద్రప్రస్థ'గా మార్చాలి

- ఢిల్లీ మంత్రికి వీహెచ్‌పీ లేఖ



న్యూఢిల్లీ

ప్రాచీన సంస్కృతీ, చరిత్రను ప్రతిబింబించేలా ఢిల్లీ నగరం పేరును 'ఇంద్రప్రస్థ'గా మార్చాలని విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) డిమాండ్ చేసింది. అలాగే ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, ఢిల్లీ రైల్వే స్టేషన్ పేర్లను ఇంద్రప్రస్థ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌గా, ఇంద్రప్రస్థ రైల్వే స్టేషన్‌గా మార్చాలని కోరింది.ఈ మేరకు ఢిల్లీ సాంస్కృతిక మంత్రి కపిల్ శర్మకు వీహెచ్‌పీ లేఖ రాసింది. దీనిపై వీహెచ్‌పీ ఢిల్లీ కార్యదర్శి సురేంద్ర కుమార్ గుప్తా మాట్లాడుతూ 'ఢిల్లీ అని చెప్పినప్పుడు కేవలం 2,000 సంవత్సరాల చరిత్ర కనపడుతుంది. అదే ఇంద్రప్రస్థ అని చెబితే.. 5వేల సంవత్సరాల చరిత్రతో అనుసంధానం అవుతాం' అని అన్నారు.

# వారితో సంబంధాలు తెంచుకోండి

- లేనిపక్షంలో మీ గుట్టు బయటపడుతుంది
- తెలంగాణ నేతలకు బండి సంజయ్ మాస్ వార్నింగ్



హైదరాబాద్

మావోయిస్టులతో సంబంధాలు ఉన్న తెలంగాణలోని రాజకీయ నాయకులను ఉద్దేశించి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం సంచలన ట్వీట్ చేశారు. రాజకీయ రంగ స్థలంలో ప్రజాస్వామ్యం గురించి వల్లె వేస్తూ.. మావోయిస్టులకు మద్దతిస్తున్న నేతలారా వెంటనే సాయుధ వర్గాలతో ఉన్న సంబంధాలను తెంచుకోండి. లేనిపక్షంలో మీ గుట్టు బయటపడుతుందని ఆయన హెచ్చరించారు. ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో, అమిత్ షా మార్గదర్శకత్వంలో కేంద్ర సంస్థలు మావోయిస్టు నిర్మూలనకే పరిమితం కావడం లేదు.. అవినీతి, నేరం, ఉగ్రవాద సంబంధాల నెట్వర్క్‌ను సైతం వెలికి తీస్తున్నాయి. దేశ భద్రతకు ముప్పుగా పరిగణించే వాళ్లు ఎవరైనా సరే తప్పించుకోలేరు అని రాసుకొచ్చారు. దేశ అంతర్గత భద్రత విషయంలో తప్పు వైపు నిలబడితే ఎంతటి ఉన్నత నాయకులైనా పతనం కాక తప్పదు" అని ఆయన స్పష్టం చేశారు. -మిగతా 2 లో

# 21 ఏండ్లకే ఎమ్మెల్యేగా పోటీ

- రాజ్యాంగ సవరణపై అసెంబ్లీలో తీర్మానం చేస్తాం
- 'జూబ్లీ' ఎన్నికలపై బీజేపీ, బీఆర్ఎస్ చీలిక కుట్రలు
- వాటిని తెలంగాణ సమాజం తిప్పికొట్టాలి
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాకపోవడానికి ఆ రెండు పార్టీలే కారణం
- చార్మినార్ వద్ద రాజీవ్‌గాంధీ సద్భావన
- యాత్ర సంస్మరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- సల్మాన్ ఖుర్షీద్‌కు రాజీవ్ గాంధీ సద్భావన అవార్డు ప్రదానం

2 లో



-మిగతా 2 లో

## సత్ప్రవర్తనలోకేరళ ముందంజ

(మొదటి తరువాయి)

తమిళనాడు దేశానికి నాయకత్వం వహించింది. ప్రజా భద్రతలో కేరళ సూచికలో అగ్రస్థానంలో ఉంది. చట్ట అమలు, వ్యక్తిగత భద్రతా భావంపై బలమైన ప్రజా విశ్వాసాన్ని ప్రదర్శిస్తుంది, ఆ తరువాత స్థానాల్లో హిమాచల్ ప్రదేశ్, ఒడిశా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ , పంజాబ్ అత్యల్ప స్థానాలను ఆక్రమించాయి.
లింగ సమానత్వం , మహిళా సాధికారతపై ప్రగతిశీల అభిప్రాయాలను ప్రదర్శిస్తూ కేరళ కూడా లింగ వైఖరిలో ముందుంది. ఉత్తరాఖండ్ , తమిళనాడు దగ్గరగా ఉన్నాయి, ఉత్తరప్రదేశ్ , గుజరాత్ అట్టడుగు స్థానంలో ఉన్నాయి.
వైవిధ్యం, వివక్ష నిర్మూలన విభాగంలో కేరళ మళ్లీ మొదటి స్థానంలో నిలిచింది. సామాజిక సమ్మిళితత్వం, కుల, మత, సాంస్కృతిక వైవిధ్యాన్ని అంగీకరించడంలో ఉన్నత స్థాయిని ప్రదర్శించింది. తమిళనాడు, పశ్చిమ బెంగాల్ తర్వాతి స్థానాల్లో ఉండగా, మధ్యప్రదేశ్ , ఉత్తరప్రదేశ్ అత్యల్ప స్థానంలో ఉన్నాయి.

**సర్వే వివరాలు**

స్థూల దేశీయ ప్రవర్తన సర్వే 22 రాష్ట్రాలను కవర్ చేసింది. ముఖాముఖి ఇంటర్వ్యూల ద్వారా 9,188 మంది పాల్గన్నారు. వారి నుంచి ప్రతిస్పందనలను సేకరించింది. నమూనాలో దాదాపు సమానమైన లింగ పంపిణీ ఉంది. 50.8 శాతం మంది పురుషులు, 49.2 శాతం మంది మహిళలు, సమతుల్య ప్రాతినిధ్యాన్ని నిర్ధారించారు. సర్వే గ్రామీణ-పట్టణ జనాభా నిష్పత్తిని కూడా ప్రతిబింబిస్తుంది, పట్టణ ప్రాంతాల నుంచి 54.4 శాతం, గ్రామీణ ప్రాంతాల నుంచి 45.6 శాతం మంది సర్వేలో పాల్గన్నారు.

## జేఈఈ మెయిన్ 2026 షెడ్యూల్ విడుదల

(మొదటి తరువాయి)

జరుగుతాయి. జనవరి సెషన్ రిజిస్ట్రేషన్ ఈ ఏడాది అక్టోబర్‌లో, ఏప్రిల్ సెషన్‌కు జనవరి నెలాఖరులో ప్రారంభమవుతుంది. అభ్యర్థుల సౌలభ్యం కోసం, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత దేశంలోని ఐఐటీలు, ప్రతిష్టాత్మక ఇంజనీరింగ్ సంస్థల్లో ప్రవేశం కోసం నిర్వహించే జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష జేఈఈ మెయిన్ 2026 షెడ్యూల్ విడుదలైంది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ఆదివారం తెలిపిన వివరాల ప్రకారం సెషన్ 1 పరీక్షలు వచ్చే ఏడాది జనవరి 21 నుంచి 30 వరకు, సెషన్ 2 ఏప్రిల్ 1 నుంచి 10 వరకు జరుగుతాయి. దృష్టిలో ఉంచుకుని ఈసారి పరీక్షా కేంద్రాలను పెంచడమే కాక, ఆధార్ ఆధారిత నిర్ధారణ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేయాలని ప్రణాళిక వేస్తున్నట్టు ఎన్‌టీఏ తెలిపింది. దరఖాస్తు ధ్రువీకరణ సమయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అభ్యర్థులు ఆధార్ సమాచారానికి మ్యాచ్ అయ్యేలా విద్యార్థుల వ్యక్తిగత వివరాలను దరఖాస్తు సమయంలో పొందుపర్చాలని, పరీక్ష సెషన్‌కు మూడు రోజుల ముందు అభ్యర్థులు అడ్మిట్ కార్డులు పొందవచ్చునని పేర్కొన్నది.

## పాక్- అఫ్ఘాన్ మధ్య ఉద్రిక్తతలకు తెర..

(మొదటి తరువాయి)

కోల్పోయినట్టు అధికారులు తెలిపారు. ఈ విషయాన్ని పాక్ భద్రతాధికారులు కూడా ధ్రువీకరించారు. అయితే, తాము చేసిన ఈ దాడుల్లో డజన్ల మంది సాయుధ దళాల సిబ్బంది మరణించారని, పౌరులెవరూ ప్రాణాలు కోల్పోలేదని పేర్కొన్నారు.ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన అఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు త్వరలో పాకిస్థాన్, శ్రీలంకతో జరగనున్న ముక్కోణపు సిరీస్ నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించింది. పాకిస్థాన్ సరిహద్దుకు సమీపంలోని పక్తికా ప్రావిన్సులోని జిల్లాలపై పాక్ వైమానిక దాడులకు దిగినట్టు అధికారులు తెలిపారు. పాక్ దాడుల్లో మరణించిన ముగ్గురు క్రికెటర్లను కబీర్, సిబ్‌ఘహతుల్లా, హరూన్‌గా గుర్తించారు. వీరు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ కోసం ప్రొవిన్షియల్ రాజధాని అయిన షరానాకు వెళ్లి తిరిగి ఉర్గున్ జిల్లాలోని తమ ఇంటికి చేరుకోగా పాక్ దాడుల్లో మరణించారు. ఈ దాడుల్లో మరో ఐదుగురు మరణించారని, ఏడుగురు గాయపడ్డారని అఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు తెలిపింది.

## ట్రంప్‌పై వెల్లువెత్తిన ప్రజాగ్రహం

(మొదటి తరువాయి)

చికాగో, లాస్ ఏంజిలీస్, బోస్టన్ సహా అనేక ప్రాంతాల్లో ఈ నిరసనల తీవ్రత అధికంగా ఉంది. 'ప్రజలే రాజులు-మేం ఎవరికీ సేవకులం కాదు' అంటూ యువతరం పెద్ద ఎత్తున వీధుల్లోకి వస్తోంది. విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, మహిళలు ఈ ఆందోళనల్లో భాగస్వాములు అవుతున్నారు. సోషల్ మీడియా వేదికగా ప్రారంభమైన ఈ అందోళనలు, ఇప్పుడు దేశాన్ని దాటి ప్రపంచవ్యాప్తంగా విస్తరించాయి. యూకే,కెనడా, జర్మనీ, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా. జపాన్, దక్షిణ కొరియా, భారత్ వంటి దేశాల్లోనూ 'నో కింగ్స్' అంటూ ట్రంప్‌నకు వ్యతిరేకంగా ఎక్కడికక్కడ నిరసన జ్వాలలు, సంఘీభావ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. అధికార దుర్వినియోగం, ఇమ్మిగ్రేషన్ కఠిన నిబంధనలు, మీడియా స్వేచ్ఛపై ఆంక్షలు, ఫెడరల్ అధికార దుర్వినియోగం వంటి ట్రంప్ విపరీత చర్యల వల్ల ప్రజాస్వామ్య విలువలు క్షీణిస్తున్నాయని ఆందోళనల్లో భాగస్వాములవుతున్న ప్రజలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నిరసనలతో వైట్‌హౌస్ ఉలిక్కిపడింది. ట్రంప్ వ్యవహారశైలిపై సొంతపార్టీలోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అమెరికా ప్రతిష్టకు భంగం కలుగుతోందంటూ వైట్‌హౌస్ ప్రతినిధులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇదంతా అమెరికా వ్యతిరేకుల ప్రచారం అంటూ ట్రంప్ అనుకూలురు ప్రజాందోళనల్ని తక్కువ చేసి చూపే ప్రయత్నం చేస్తున్నారు. వాషింగ్టన్ డీసీ రాష్ట్రంలో వైట్‌హౌస్, నేషనల్ మాల్ ఎదుట ట్రంప్ అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా వేలాదిమంది ప్రదర్శనలు నిర్వహించారు. న్యూయార్క్ రాష్ట్రంలోని న్యూయార్క్ సిటీ, అల్బనీ, వాల్‌స్ట్రీట్ ప్రాంతాల్లో 'నో కింగ్స్ ఇన్ అమెరికా' అనే బ్యానర్లతో భారీ ర్యాలీని నిర్వహించారు. కాలిఫోర్నియా రాష్ట్రంలోని లాస్ ఏంజిలిస్, శాన్ ఫ్రాన్సిస్కో, శాన్‌డియాగో నగరాల్లో జరిగిన ఆందోళనల్లో హాలీవుడ్ ప్రముఖులు, విద్యార్థులు పాల్గొని ట్రంప్ రాజ్యవాద ధోరణిని విమర్శించారు. టెక్సాస్ రాష్ట్రంలోని హ్యూస్టన్, ఆస్టిన్, డల్లాస్ నగరాల్లో నిరసనకారులకు, ట్రంప్ అనుచరులకు మధ్య ఘర్షణలు జరిగాయి.

## వారితో సంబంధాలు తెంచుకోండి

కర్తవ్య భవన్ లోకి కార్యాలయం

ఇదిలా ఉండగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం తన శాఖ కార్యాలయాన్ని కర్తవ్య భవన్ లోకి మార్చారు. సెంట్రల్ విస్టా రీ డెవలెప్ మెంట్ ప్రాజెక్టులో భాగంగా నూతనంగా నిర్మించిన "కామన్ సెంట్రల్ సచివాలయం" ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ గత ఆగస్టు 6న ప్రారంభించిన సంగతి తెలిసిందే. సుమారు 1.5 లక్షా చదరపు మీటర్ల ప్లింట్ ఏరియా కలిగి ఉన్న ఈ భవనం, రెండు బేస్‌మెంట్‌లతో పాటు 7 అంతస్తులుగా నిర్మించారు.
కేంద్ర హోం మంత్రి అమిత్ షాతోపాటు సహాయ మంత్రి నిత్యానందరాయ్ కార్యాలయాలు ఇప్పటికే కర్తవ్య భవన్ లోని లెవెల్ 5లోకి మారాయి. దీపావళి సందర్భంగా ఈరోజు మంచి మహూర్తం ఉండటంతో బండి సంజయ్ పూజారుల వేద మంత్రోచ్చారణల కర్తవ్య భవన్ లోకి మధ్య అడుగుపెట్టారు. కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తనకు కేటాయించిన సీట్లో ఆశీసునలయ్యారు.

## భూ సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం

(మొదటి తరువాయి)

జరిగాయనీ, అదే భూమి సర్వేలో తప్పులు చేస్తే ప్రజలు తిరగబడే అవకాశం ఉందని సీఎం హెచ్చరించారు. "తెలంగాణలో ప్రతీ పోరాటం భూమి చుట్టూనే జరిగింది. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం నాటి సాయుధ రైతాంగ పోరాటం జరిగింది. జల్, జంగల్, జమీన్ కోసం కొమురం భీం, ఇస్నూర్ దొరల ఆక్రమణ నుంచి తన భూమిని విడిపించుకునేందుకు వీరోచిత పోరాటం చేసిన చిట్యాల ఐలమ్మలే మనకు ఆదర్శం. భూమిని కన్న తల్లిలా మనమంతా భావిస్తాం. భూ యజమానుల హక్కులను కాపాడి, భూ సరిహద్దులను నిర్ణయించే బాధ్యత మీపై పెట్టబోతున్నాం. మీరు తప్పు చేస్తే మీకే కాదు.. ప్రభుత్వానికి కూడా చెడ్డపేరు వస్తుంది అందుకే ప్రతీ ఒక్కరు బాధ్యతగా పనిచేయండి" అని వారికి సీఎం దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వంలో తెచ్చిన ధరణి చట్టం కొద్ది మంది దొరలకు చుట్టంగా మారిందని వ్యాఖ్యానించారు. "భూ ఆక్రమాలు, అవినీతి వల్ల ఓ ఎంఆర్వోను పెట్రోల్ పోసి తగుల బెట్టిన ఘటనలను చోటు చేసుకున్నాయి. ధరణి భూతాన్ని పెంచి పోషించి భూమిపై ఆధిపత్యాన్ని చెలాయించాలనుకున్న గత పాలకులను ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారు. అధికారంలోకి వచ్చాక ధరణి దరిద్రాన్ని వదిలిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం.. అధికారంలోకి రాగానే ధరణి నుంచి విముక్తి కల్పించాం" అని సీఎం రేవంత్ అన్నారు. తెలంగాణలో




భూ హక్కులు కల్పించింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తు చేశారు.
సీలింగ్ యాక్ట్‌ను తీసుకొచ్చి జాగీర్దార్ల వ్యవస్థను రద్దు చేశామని చెప్పారు. ఫలితంగా రాష్ట్రంలో దాదాపు 25 లక్షల ఎకరాల భూమిని పంచామని సీఎం పేర్కొన్నారు. "పదేండ్లు రాష్ట్రంలో అధికారాన్ని చెలాయించిన బీఆర్ఎస్ నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదు. 15 సంవత్సరాల పాటు గ్రూప్-1 నియామకాలను చేపట్టలేదు. తాము అదికారం చేపట్టిన వెంటనే టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం. మొదటి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలిచ్చాం. త్వరలో గ్రూప్-3, గ్రూప్-4 ఉద్యోగాలను భర్తీ చేస్తాం" అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడమే మా లక్ష్యమని చ్పెప్పారు. ఆ దిశగా ముందుకెళ్లేందుకు నిబద్ధతతో పని చేయాలని సీఎం వారికి సూచించారు.

**ప్రజల కోసం పనిచేయండి : మంత్రి పొంగులేటి**

ప్రయివేట్ లైసెన్స్‌డ్ సర్వేయర్లు ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ ప్రజల కోసం పని చేయాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత ప్రభుత్వం ధరణి పేరిట చేసిన తప్పులను సరిదిద్దేందుకు తమ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. సాదా బైనామాలు, ఇతర భూ సమస్యలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న 9.80 లక్షల దరఖాస్తులను దశలవారీగా పరిష్కరిస్తున్నామని చెప్పారు. అవకతవకలకు తావు లేకుండా ప్రభుత్వ ఆలోచనలకనుగుణంగా చిత్తశుద్ధితో పనిచేయాలని వారికి విజ్ఞప్తి చేశారు. నిబద్ధతతో పని చేస్తామని ఈసందర్భంగా సర్వేయర్లతో పొంగులేటి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, మందుల సామేల్, నాగరాజు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మేధోమథనానికి వేదికగా విశాఖ

(మొదటి తరువాయి)

శాఖల అధికారులతో ఆదివారం సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సులో దావోస్ తరహాలోనే పెట్టుబడిదారులు, విధాన నిర్ణేతలు మధ్య చర్చలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంశాల వారీ చేపట్టే ఈ సెషన్లలో విధానాలపై మేధోమథనం జరిగితే పరిశ్రమలు, ప్రభుత్వానికి మేలు కలుగుతుందన్నారు. ఎఐ ఫర్ గుడ్, సెమీ కండక్టర్స్, ఆరోగ్య రంగం, ఇన్నోవేషన్స్, స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్ టెక్ వంటి అంశాలపై సదస్సులో చర్చించాలని సిఎం పేర్కొన్నారు. స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్, చైన్ లింకేజ్‌తో పాటు నాణ్యమైన ఉత్పత్తుల తయారీ వంటి అంశాలపై చర్చించాలన్నారు. లాజిస్టిక్స్ రంగంలో రహదారులు, అంతర్గత జలరవాణా, వేర్‌హౌస్, కోల్డ్ స్టోరేజీలు వంటి అంశాలతో పాటు అగ్రిటెక్, రేర్ ఎర్త్ మినరల్స్‌లో విలువ జోడింపు, స్వర్ణాంధ్ర సర్క్యులర్ ఎకానమీ, పి-4 వంటి అంశాలపై చర్చించేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. పారిశ్రామిక ప్రగతికి ప్రభుత్వ పాలసీలే కీలకమవుతాయని, ప్రస్తుతం అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానాల ద్వారా గూగుల్ వంటి దిగ్గజ ఐటి కంపెనీలు రాష్ట్రంలో భారీ పెట్టుబడులతో ముందుకొచ్చాయన్నారు. 15 బిలియన్ డాలర్ల అతిపెద్ద పెట్టుబడితో గూగుల్ వంటి దిగ్గజ ఐటి కంపెనీలు రాష్ట్రంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చినట్లు సిఎం వెల్లడించారు. గూగుల్ రాకతో విశాఖ హ్యాపెనింగ్ సిటీగా మారిందన్నారు. సానుకూల విధానాలతోనే వాణిజ్యం, పరిశ్రమలు పెట్టుబడులతో ముందుకొచ్చే అవకాశముందన్నారు. పరిశ్రమలకు అవసరమైన మానవ వనరుల నైపుణ్యం నిరంతర ప్రక్రియగా ముందుకు సాగాలన్నారు. మానవ వనరులే మనకున్న అతిపెద్ద మూలధనమని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. విశాఖలో జరిగే సిఐఐ సదస్సుకు హాజరయ్యే వారికి హోమ్‌స్టేలో వసతి కల్పించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. దేశ విదేశీ కంపెనీల ప్రతినిధులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు, మంత్రులు, నిపుణులను కూడా ఈ సదస్సుకు ఆహ్వానించాలన్నారు. జాతీయ స్థాయిలోని విశ్వ విద్యాలయాలు, ప్రముఖ విద్యాసంస్థలు కూడా హాజరయ్యేలా చూడాలని, దేశ ప్రయోజనాలు ఆశించి అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంగా ఈ భాగస్వామ్య సదస్సును రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. వన్ ఫ్యామిలీ-వన్ ఎఐ తరహాలో ఎపి టూ ఎఐ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సిఎం సూచించారు. భాగస్వామ్య సదస్సులో రాష్ట్రంలో వనరులు, పెట్టుబడి అవకాశాలను వివరించేలా ప్రెజెంటేషన్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎకనామిక్ కారిడార్లు, పారిశ్రామిక క్లస్టర్లు, అమరావతి బ్లూ గ్రీన్ కేపిటల్, వాటర్ సెక్యూరిటీ, సుపరిపాలనలో టెక్నాలజీ అనుసంధానం వంటి అంశాలను ప్రస్తావించాలని అధికారులకు సిఎం దిశా నిర్దేశం చేశారు. ఈ సమీక్షలో పరిశ్రమలశాఖ మంత్రి టిజి భరత్, ఇడిబి అధికారులు పాల్గనగా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భారత పరిశ్రమల సమాఖ్య డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, సిఐఐ ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గన్నారు

## రైతుల తిప్పలు కనిపిస్తలేవా రేవంత్?

(మొదటి తరువాయి)

మరింత నష్టపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. రూ.8,100 ధర ఉన్న పత్తిని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో దళారులకు రూ. 5,900కు అమ్ముకోవాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఫలితంగా రైతులు క్వింటాలుకు రూ. 2 వేల చొప్పున నష్టపోతున్నారని పేర్కొన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి పంటలు కొనాలని డిమాండ్ చేశారు.

**మొద్దు నిద్రలో ప్రభుత్వం**

రాష్ట్రంలో 6 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు అయిందని హరీశ్‌రావు తెలిపారు. మార్కెట్లో మక్కలు పెట్టుకుని రైతులు పడిగాపులు కాస్తుంటే ప్రభుత్వం మాత్రం మొద్దు నిద్రలో ఉందని దుయ్యబట్టారు. ఇప్పటికే 30 నుంచి 40 శాతం వరకు రైతులు దళారులకు పంటను అమ్ముకున్నారని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఎకరానికి రైతులు రూ. 10 వేలు నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రతిపక్షాలపై నోరు పారేసుకోవడం తప్ప రేవంత్‌రెడ్డికి రైతులంటే పట్టింపులేదని మండిపడ్డారు. రెండు రైతుబంధులు ఎగ్గొట్టిన రేవంత్‌రెడ్డిని రైతులు క్షమించరని హెచ్చరించారు. రుణమాఫీ సగమే చేశారని, కౌలు రైతుకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి మాట తప్పారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తు ఇచ్చామని, రేవంత్ ప్రభుత్వం మాత్రం సాయంత్రం 5 గంటల నుంచి తెల్లవారుజామున 3 గంటల వరకు ఇస్తున్నదని తెలిపారు.

**సద్దితింటున్న రైతులతో ముచ్చట్లు**

పొలాల వద్ద సద్ది తింటున్న రైతుల వద్దకు వెళ్లి హరీశ్‌రావు ఆత్మీయంగా ముచ్చటించారు. చిన్నకోడూరు మండలం గంగాపూర్‌లో మధ్యా హ్నం సమయంలో రైతులు పనులు ముగించుకొని సద్ది తినేందుకు వెళ్తుండగా హరీశ్‌రావు వారిని చూసి అకడికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సద్ది తింటున్న మహిళా రైతులతో పాటు నేలపై కూర్చొని రైతులతో మాట్లాడారు. సన్నబియ్యంతో అన్నం ముద్ద అవుతున్నదని, మంచిగా ఉండలేదని రైతులు హరీశ్‌రావు దృష్టికి తీసుకొచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా రంగనాయక సాగర్ నిర్మించడం వల్లే సాగునీళ్ల బాధ తొలగిందని రైతులు చెప్పారు. మూడు పంటలు పండిసున్నామంటే మీరు తెచ్చిన కాళేశ్వరం నీళ్లవల్లే సార్ అని తెలిపారు. వ్యవసాయానికి సరిపడా కరెంట్ ఇవ్వ డం లేదని చెప్పారు. మిర్చి పంట వేయక ముం దు తాము గుడిసెల్లో ఉండేవాళ్లమని, వేశాక మీ దయతో భవనాలు నిర్మించుకున్నామని రైతులు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, సొసైటీ చైర్మన్లు కనకరాజు, సదానందంగౌడ్, ఉమ్మడి జిల్లా గొర్ల పెంపకందార్ల మాజీ అధ్యక్షుడు శ్రీహరియాదవ్, మాజీ వైస్ ఎంపీపీ పాపయ్య, ఆయా మండలాల మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 21 ఏండ్లకే ఎమ్మెల్యేగా పోటీ

- రాజ్యాంగ సవరణపై అసెంబ్లీలో తీర్మానం చేస్తాం
- 'జూబ్లీ' ఎన్నికలపై బీజేపీ, బీఆర్ఎస్ చీలిక కుట్రలు
- వాటిని తెలంగాణ సమాజం తిప్పికొట్టాలి
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాకపోవడానికి ఆ రెండు పార్టీలే కారణం
- చార్మినార్ వద్ద రాజీవ్‌గాంధీ సద్భావన
- యాత్ర సంస్మరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- సల్మాన్ ఖుర్షీద్‌కు రాజీవ్ గాంధీ సద్భావన అవార్డు ప్రదానం

**ధూల్‌పేట**

పద్దెనిమిది ఏండ్లకే ఓటు హక్కును కల్పించి దేశ అభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. అదే స్ఫూర్తితో 21 ఏండ్లకే శాసనసభ్యుడిగా పోటీ చేసే అవకాశం కల్పిస్తూ రాజ్యాంగ



సవరణ తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. దానిపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామని అన్నారు. హైదరాబాద్‌లోని చార్మినార్ వద్ద రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర స్మారకోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేంద్ర మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షిద్‌కి "రాజీవ్ గాంధీ సద్భావన అవార్డు"ను ప్రదానం చేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ దేశంలో గాంధీ అనే పదం భారతదేశానికి పర్యాయపదం అనీ, గాంధీ కుటుంబం దేశానికి స్ఫూర్తినిచ్చిందన్నారు. దేశ సమగ్రతను కాపాడేందుకు ఇందిరా గాంధీ ప్రాణాలర్పించారనీ, దేశం కోసం మూడు తరాలు ప్రాణాలర్పించిన చరిత్ర గాంధీ కుటుంబానిదన్నారు. దేశ సమగ్రతను కాపాడేందుకు ఆనాడు రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర చేశారనీ, ఆయన స్ఫూర్తిని కొనసాగించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. సల్మాన్ ఖుర్షీద్‌కి రాజీవ్ సద్భావన అవార్డ్ అందించడం అందరికీ గర్వకారణం అన్నారు.

## 2025 అక్టోబర్ 20, సోమవారం తెలుగు పంచాంగం




మాసం - పక్షం
ఆశ్వయుజ మాసం
కృష్ణ పక్షం
తిథి
త్రయోదశి: అక్టోబర్ 19 ఉదయం 9:02
అక్టోబర్ 20 ఉదయం 8:37 వరకు
చతుర్దశి: అక్టోబర్ 20 ఉదయం 8:37
అక్టోబర్ 21 ఉదయం 8:36 వరకు
నక్షత్రం
ఉత్తరఫల్గుని: అక్టోబర్ 19 రాత్రి 10:14 అక్టోబర్ 20 రాత్రి 12:16 వరకు
హస్త: అక్టోబర్ 20 రాత్రి 12:16 అక్టోబర్ 21 రాత్రి 2:20 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:43 - 5:26
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:38 - 12:22
అమృతకాలం: రాత్రి 7:44 - 9:19
అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 7:40 - 9:08
యమగండం: మధ్యాహ్నం 10:35 - 12:03
దుర్ముహూర్తం: ఉదయం 11:15 -12:03, రాత్రి 10:09 - 10:57
వర్జ్యం: మధ్యాహ్నం 2:22- 3:58

# కుత్బుల్లాపూర్ అభివృద్ధికి ప్రజల మద్దతు

## హన్మంత్ రెడ్డి చైర్మన్‌గా ఏకగ్రీవ ఎన్నిక



**నిజాంపేట్, అక్టోబర్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని క్రాంతి నగర్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అక్టోబర్ 19న సమావేశమై, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధిపై హర్షం వ్యక్తం చేశారు. ఎన్నడూ గత ప్రభుత్వాల్లో నోచుకోలేని మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ అభివృద్ధికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సేవలను ప్రశంసిస్తూ, ఆయన్ను అసోసియేషన్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సహకారంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోంది. ప్రతి కాలనీకి మౌలిక సదుపాయాలు, రోడ్లు, డ్రైనేజీ, లైటింగ్ వంటి పనులను ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తామని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కుత్బుల్లాపూర్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎంసీ జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, 1వ డివిజన్ అధ్యక్షులు రాజి రెడ్డి, సీనియర్ నాయకులు పద్మ రావు, సిద్ధనోళ్ళ సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ మైసీగారి శ్రీనివాస్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాషిని బుగ్గారెడ్డి, గంజి కోటేశ్వరరావు, గొల్ల నరసింహులు, రాఘవేంద్ర రెడ్డి, కృష్ణ చైతన్య కోటగిరి, గంజి ప్రభాకర్, హరిబాబు తోట, సుర రాజా సామయ్య (రాజ సుర), నరేష్ కుమార్, భీమ్ రెడ్డి, వంశి రెడ్డి, శ్రీధర్, మంతటి ప్రకాష్, విజయ్ సింహ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## శబరిమలై యాత్రకు బయల్దేరిన స్వాములకు శుభాకాంక్షలు తెలిపిన యువనాయకుడు నవీన్ కుమార్



**మహేశ్వరం, అక్టోబర్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో అయ్యప్ప స్వాముల పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు బూరుగుల నవీన్ కుమార్ పాల్గొని, భక్తులతో కలిసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మాల ధరించిన స్వాములు పాదయాత్రగా శబరిమలై యాత్రకు బయలుదేరగా, వారికి నవీన్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. యాత్రకు బయలుదేరిన స్వాముల్లో అమీర్పేట రవి స్వామి, ఆయిాల సాయి సందీప్, సాయి, శ్రీను తదితరులు ఉన్నారు. భక్తి మార్గంలో అడుగులు వేస్తున్న స్వాములకు గ్రామస్థాయిలో యువనాయకుడు ఇచ్చిన మద్దతు, ఆశీర్వాదాలు భక్తుల మనసులను తాకాయి.

## స్వర్ణకార సంఘం అధ్యక్షుడిని సత్కరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



**ఆమనగల్లు, అక్టోబర్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షునిగా ఇటీవల ఎన్నికైన మారోజు జంగాచారిని ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాదులోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘ అభివృద్ధికి ఆయన చేపట్టే కార్యక్రమాలకు పూర్తి మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాల సంస్థ మాజీ డైరెక్టర్ వస్తువుల జంగయ్య, మాజీ ఎంపీపీ రఘురాములు, సంఘ ప్రధాన కార్యదర్శి మహేశ్వరం సంతోషా చారి, నాయకులు శ్రీనివాస్, రూపేష్, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్య భద్రతే లక్ష్యం- సుంకిరెడ్డి



**కడ్తాల్, అక్టోబర్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ మండలంలోని చల్లంపల్లి గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఐదవ ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. చల్లంపల్లి సహా పరిసర గ్రామాల నుంచి 300 మందికిపైగా పాల్గొని రక్త పరీక్షలు చేయించుకున్నారు. నిపుణుల వైద్యుల సలహాలు, సూచనలతో పాటు ఆర్గానిక్ హెల్త్ కిట్స్ పంపిణీ చేశారు.ప్రతి మారుమూల గ్రామానికి మొబైల్ హెల్త్ క్లినిక్ సేవలు అందించాలనే లక్ష్యంతో శిబిరాలు నిర్వహిస్తున్నామని సుంకిరెడ్డి తెలిపారు. గ్రామస్తులు ఈ సేవలను ప్రశంసిస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా సురేందర్ రెడ్డి, మాధవ రెడ్డి, తిరుపతి రెడ్డి, పర్వతాలుయాదవ్, నాయిని నరేందర్, అమర్నాథ్ రెడ్డి, శ్రీశైలం గౌడ్, గడ్డం వెంకటేష్, మర్ల శ్రీశైలం యాదవ్, పోతుగంటి అశోక్, మాలే రాములు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ సోషల్ మీడియా మండల ఇన్చార్జిగా బోల్ల యాదగిరి



**తలకొండపల్లి, అక్టోబర్ 19 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
తలకొండపల్లి మండలం బిసి జేఏసీ సోషల్ మీడియా ఇన్చార్జిగా తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన బోల్ల యాదగిరి నీ నియమించారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీసీ జేఏసీ సమావేశంలో మండల బిసి జేఏసీ నూతన కమిటీని ఎనుకున్నారు. రాబోయే రోజుల్లో బీసీలకు న్యాయం జరిగేలా 42 శాతం రిజర్వేషన్ సాధించేలా తగిన కృషి చేస్తానని తనపై నమ్మకం ఉంచి మండల సోషల్ మీడియా ఇన్చార్జిగా నియమించిన మండల బీసీ జేఏసీ నాయకులకు యాదగిరి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిసి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కడ్తాల్ నూతన తహసీల్దార్‌గా జయశ్రీ.



**కడ్తాల్ ,అక్టోబర్ 19 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల నూతన తహసీల్దార్ గా జయశ్రీ ని నియమిస్తూ కలెక్టర్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. కడ్తాల్ మండలంలో రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహించిన ముంతాజ్ బేగం చేవెళ్ల డీఏవో గా బదిలీపై వెళ్లారు. సైదాబాద్ తహసీల్దార్ గా పనిచేసిన జయశ్రీ కి ప్రస్తుతం కడ్తాల్ నూతన తహసీల్దార్ గా పోస్టింగ్ ఇచ్చారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం



**జీడిమెట్ల, అక్టోబర్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలో ఉన్న బీరప్ప నగర్ కాలనీలో రోడ్డు మరియు డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఎదురవుతున్నాయని కాలనీ వాసులు తెలియజేశారు. ప్రజల ఆవేదనను గమనించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి, కాలనీకి చేరుకొని స్థానికులతో కలిసి పర్యటించారు. సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకొని, తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కోరారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన సేవా ధ్యేయమని పేర్కొన్న భరత్ సింహ రెడ్డి, కాలనీ అభివృద్ధికి నిరంతరంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీ వాసులు నాయకత్వం చూపిన స్పందనపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సంతోష్, కృష్ణా రెడ్డి, నార్లకంటి ప్రతాప్, వెంకటేష్, కోటేశ్వరరావు, పి. వెంకటేష్, సాహు, బాల్ రెడ్డి, మధుసూదన్, మంగయ్య, సురేష్, నరేందర్, కుమార్, రాజు, శ్రీకాంత్, తిరుపతి, కొండయ్య పటేల్, మురళీధర్ రావు, రాకేష్, నాగి రెడ్డి, ఎస్.ఎన్.రాజు, సాల్మోహన్ రావు, రాము తదితరులు పాల్గొన్నారు.

## షిరిడి నగర్ సమస్యలపై కార్పొరేటర్ పాదయాత్ర




**అల్విన్ కాలనీ, అక్టోబర్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
షిరిడి నగర్ లో డ్రైనేజ్ సమస్యలపై స్థానికులు వినతిని స్వీకరించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, కాలనీలో పాదయాత్ర నిర్వహించి సమస్యలను పరిశీలించారు. ఓపెన్ నాలాకు రిటైనింగ్ వాల్ నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందని హామీ ఇచ్చారు. కాలనీ అసోసియేషన్ కార్యాలయ నిర్మాణానికి అవసరమైన సాయం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్ శ్రీధర్, ఉపాధ్యక్షుడు అమరేందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ మూర్తి, ఖజానాదారు ప్రవీణ్ సింగ్, సభ్యులు చంద్రమౌళి, ప్రకాష్, ఉదయ్ కిరణ్, సాయిబాబా, రాజేష్, సురేష్ బాబు, రమేష్, రాంగోపాల్, ఆనందబాబు, మూల్చంద్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బూత్ నంబర్ 172 ప్రబారిగా యశ్వంత్ నియామకం



**రహమత్ నగర్, అక్టోబర్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్ నగర్ డివిజన్ బూత్ నంబర్ 172కు భాజాప సీనియర్ నేత, సెంట్రల్ జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అంకెర్ల యశ్వంత్ ను ప్రబారిగా నియమించారు. ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక బూత్ కో-ఆర్డినేటర్లు దివ్య తేజ, గోపాల్, శ్రీకాంత్, ఈమాతో కలిసి బూత్ పరిధిలో ప్రచారం నిర్వహించారు. ప్రజలు బీజేపీకి బ్రహ్మరథం పడుతున్నారని, పార్టీ విజయానికి బూత్ స్థాయిలో శ్రమించేందుకు సిద్ధంగా ఉన్నామని యశ్వంత్ పేర్కొన్నారు.

# సోమాజిగూడ డివిజన్ లో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం...


-పాల్గొన్న జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్...
-కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం...
-టిడిపికి గుడ్ బై ...కాంగ్రెస్ లో మహానంది చేరిక...



**సోమాజిగూడ, అక్టోబర్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** నియోజకవర్గం సోమాజిగూడ డివిజన్ జయప్రకాష్ నగర్ మరియు ఇంజనీరింగ్ కాలనీ మిత్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగిన కార్యక్రమంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ పాల్గొన్నారు. సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మహానంది కాంగ్రెస్ పార్టీ లో చేరిన సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీ లోకి నవీన్ యాదవ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని అభివృద్ధి మార్గంలో తీసుకెళ్లడమే తన ఏకైక లక్ష్యమని, కాంగ్రెస్ పార్టీకి మీ అందరి సహకారం, ఆశీర్వాదం ఎంతో అవసరమని, ఈసారి మనందరం కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేద్దాం అన్నారు.
ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రంధాలయం చైర్మన్ రియాజ్, కార్పొరేటర్లు సంగీత శ్రీనివాస్ యాదవ్, సీఎన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సంజయ్ గౌడ్, కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా క్యామ మల్లేష్...

వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య...ప్రకటించిన ఎగ్గె మల్లేషం ...





**నాగోల్, అక్టోబర్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** నాగోల్ లోని బీరప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో రాష్ట్ర కురుమ సంఘం విస్తృత స్థాయి సమావేశం జరిగింది. రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేషం ఆద్వర్యంలో సమావేశం జరిగింది. రాష్ట్ర కమిటీ మరియు జిల్లా కమీటీల ఏకగ్రీవ ఆమోదం మేరకు క్యామ మల్లేష్ ను రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు గా నియామకం జరిగింది. మరియు రాష్ట్ర కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆలేరు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ను రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఎగ్గె మల్లేశం ప్రకటించారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన డిసిసిబి డైరెక్టర్ వెంకటేష్ గుప్తా

## ఆర్థిక సహాయం అందజేత



**కడ్తాల్, అక్టోబర్ 19 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** కడ్తాల్ మండలంలోని ముద్విన్, ఎక్వాయిపల్లి, ఆమనగల్లు మండలం రంనుంతల గ్రామంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా పలువురు నాయకులతో కలిసి ఆదివారం పరామర్శించారు. మాజీ పిఎసిఎస్ చైర్మన్, మాజీ సర్పంచ్, మాజీ వైస్ ఎంపీపీ భాస్కర్ రెడ్డి భార్య నిర్మలమ్మ మృతి చెందారు. ఆమె కుమారుడు రాఘవరెడ్డిని పరామర్శించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. అదేవిధంగా ఎక్వాయిపల్లి గ్రామానికి చెందిన ఐకెపి కార్యాలయంలో ఎం.బి.కె గా పని చేస్తున్న ఈర్లపల్లి మల్లేష్ మృతి చెందారు. రామ్ నుంతల మాజీ సర్పంచ్ శ్రీను నాయక్ మేనమామ పీ. పిక్య నాయక్ మృతి చెందారు. వారి మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మల్లేష్ భార్య వెంకటమ్మను వెంకటేష్ గుప్తా పరామర్శించి రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మహేష్ యాదవ్ రూ. ఐదువేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ జోగు వీరయ్య, మాజీ ఎంపీటీసీ లచ్చి రామ్ నాయక్, మాజీ సర్పంచులు యాదయ్య, శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ లు వినోద్, ముత్యాలు, మాజీ వార్డు మెంబర్లు మహేష్, బిక్షపతి, సింగల్ విండో డైరెక్టర్ వెంకటయ్య, పొట్టి శ్రీను, జంగయ్య, పోతుగారి మహేష్, సిద్దిగారి సురేష్, జంగయ్య, పాండు, పెద్దపంతు, చిన్న పంతు, హందా, జగన్నాయక్, రవి తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కాంగ్రెస్ తోనే: లక్ష్మారెడ్డి

-బీసీల రిజర్వేషన్లపై బీజేపీ నేతలను నిలదీయండి
-బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పిస్తాం: కేఎల్ఆర్



**తుక్కుగూడ,అక్టోబర్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పార్టీ కార్యాలయంలో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ....బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిస్తే... ఢిల్లీ బీజేపీ నాయకత్వం అడ్డుకుంటుందని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆరోపించారు. ఈరోజు తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో లేమూరు గ్రామం నుంచి బీఆర్ఎస్ కు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ లో చేరారు. వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని... కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేఎల్ఆర్. ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పిస్తే... బీజేపీ కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. గ్రామాల్లో బీజేపీ నాయకులు తిరిగితే బీసీ రిజర్వేషన్లపై నిలదీయాలని లక్ష్మారెడ్డి ఆయా సంఘాలను కోరారు. కందుకూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ రెడ్డి, గులివి పద్మా జంగయ్య, ఢిల్లీ శ్రీధర్ ఆధ్వర్యంలో హస్తం గూటికి చేరారు బీఆర్ఎస్ నాయకులు. బీఆర్ఎస్ నుంచి సీనియర్ నాయకులు డప్పు పోచయ్య, యాచారం జంగయ్య, ముచ్చర్ల శ్యామ్ కుమార్, గంగరి గణేష్, చిన్నగల యాదగిరి, మంచాల ప్రశాంత్ సహా కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల నాయకులు బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ వైఎస్ చైర్మన్ చాకలి యాదయ్య, ప్రభాకర్ రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అంబర్పేట్ బిడ్డ కు అమెరికాకు చెందిన యూనివర్సిటీ నుండి ఆగ్రాలో డాక్టరేట్ బిరుదు ప్రధానం ...




**అంబర్పేట్, అక్టోబర్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** అంబర్పేట్, పటేల్ నగర్ కు చెందిన ప్రముఖ భరతనాట్య గురువు శ్రీమతి కూన ప్రియదర్శిని కి ఆగ్రా లోని రాడిసన్ హోటల్లో అమెరికాకు చెందిన జార్జియా డిజిటల్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా లభించింది. అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థ నీతి ఆయోగ్ ద్వార భరతనాట్య విభాగం లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును సిని నటి మరియు విఖ్యాత భరతనాట్య కళాకారిణి సుధా చంద్రన్ చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది. ఈ పురస్కారాలు తీసుకున్నందుకు కారకులైన తన గురువులకు మరియు తల్లిదండ్రులకు డాక్టర్ కూన ప్రియదర్శిని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాన్స్ మాస్టర్ సిరాజ్, రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

# యూసఫ్ గూడలో హీరో సుమన్ ఇంటింటి ప్రచారం...

పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ తండ్రి శ్రీశైలం యాదవ్,వర్ష నవీన్ యాదవ్





**యూసఫ్ గూడా,అక్టోబర్ 19 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడ యాదగిరి నగర్ లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ మరియు నవీన్ యాదవ్ సతీమణి వర్ష యాదవ్ సినిమా హీరో సుమన్ పాల్గొని ప్రజలను ఆత్మీయంగా కలుసుకున్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకే ఓటు వేయాలని కోరుతూ, అభివృద్ధి సమానత్వం సంక్షేమం కోసం కాంగ్రెస్ నే ప్రజల ఆశగా నిలబెట్టాలని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలసదనంలో దీపావళి వేడుకలు

## కలెక్టర్ హైమావతి



**సిద్దిపేట, అక్టోబర్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా కేంద్రంలోని బాలసదనంలో దీపావళి సందర్భంగా పిల్లలకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి, వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. "మీరు ఎంచుకున్న రంగంలో శారీరక, మానసిక శక్తిని కూడగట్టుకుని రోల్ మోడల్‌గా ఎదగాలి" అని ఆమె సూచించారు. పిల్లల ఆరోగ్యం, భోజన వ్యవస్థపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, సిబ్బందికి పలు సూచనలు చేశారు. శిశుగృహను సందర్శించి, శిశువులను స్వంత పిల్లల మాదిరే చూసుకోవాలని ఆదేశించారు. "పండగ రోజు నా క్యాంపు కార్యాలయంలో స్వయంగా వంట చేసి భోజనం పెడతాను" అని తెలిపారు.

# ఉల్లంపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**హుస్నాబాద్, అక్టోబర్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** చిగురుమామిడి మండలంలోని ఉల్లంపల్లి గ్రామంలో ఆదివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులకు కనీస మద్దతు ధర క్వింటాలుకు గ్రేడ్ 'ఎ' రకం వరికి 2389, సాధారణ రకం వరికి 2369, సన్న రకం వరికి 500 బోనస్ ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, జిపిఓ, సీసీలు, విఓఎలు పాల్గొనగా, రైతులు, హమాలీలు, ట్రాక్టర్ యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి.**



**నల్లగొండ, అక్టోబర్ 19 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఒక్కో దీపాన్ని వెలిగిస్తూ చీకటిని తరిమేసినట్టుగానే..మనుషుల్లో అజ్ఞానమనే చీకటిని తొలగిస్తూ..జ్ఞాన వెలుగులు నింపే దీపాల పండుగ దీపావళి" అని మంత్రి పేర్కొన్నారు. ఈ దీపావళి ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలనీ,ఆ లక్ష్మీదేవి కృపాకటాక్షాలతో ప్రతి ఇల్లు సకల శుభాలు, పాడి పంటలు,సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో వెల్లివిరియాలనీ ఆకాంక్షించారు. పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు తమ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు పిల్లలు,పెద్దలు పటాకులు కాల్చేటప్పుడు ప్రభుత్వం సూచించిన జాగ్రత్తలు పాటిస్తూ..ఈ దీపావళి పండుగ అత్యంత ఉత్సాహంగా జరుపుకోవాలని సూచించారు. రాక్షస సంహారంతో చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ పురస్కరించుకుని మరొక్కమారు ప్రజలకు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## జక్క లక్ష్మమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న

**-రంగారెడ్డి జిల్లా మాజీ రైతుబంధు చైర్మన్**
**-తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం డైరెక్టర్ వంగేటి లక్ష్మారెడ్డి**



**అబ్దుల్లాపూర్ మెట్. అక్టోబర్ 19 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండల లోని గండి చెరువు వాస్తవులు జక్క లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్య కారణాల మరణించడం జరిగింది అనంతరం ఈరోజు ఆదివారం నాడు మధ్యాహ్నం 12 గంటలకి ఆద్య కన్వెన్షన్ హాల్ నారాయణ కాలేజ్ పక్కనే ఉన్న పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలో గండి చెరువు వాస్తవులు జక్క లక్ష్మమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ రైతు బంధువు చైర్మన్ తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం డైరెక్టర్ వంగేటి లక్ష్మారెడ్డి. జక్క లక్ష్మమ్మ ఫోటోకు పూలమాల లేసి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన చిక్కిరి శ్రీకాంత్



**మహేశ్వరం, అక్టోబర్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు టిఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్. పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించిన ఆయన, టపాకాయలు పేల్చే సమయంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పూజలతో ప్రారంభమై రాత్రి వరకు జరిగే వేడుకల్లో అప్రమత్తత అవసరమని తెలిపారు. జిల్లా ప్రజలకు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.

## హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో "స్నేహ మిలన్"




**చొప్పదండి, అక్టోబర్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** స్థానిక వరలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో "స్నేహ మిలన్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య కార్యకర్తలు, దాతల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో రాబోయే కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు, రాంలీల నిర్వహణపై చర్చించగా, కోశాధికారి దండె మహేష్ వార్షిక ఆదాయ వ్యయాలను ప్రకటించగా సభ్యులందరూ ఆమోదించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్టిడిడిసిఓ గుర్రం ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ, హిందూ సమాజ ఐక్యతకు ఈ కార్యక్రమాలు నిదర్శనమని, సనాతన ధర్మ పరిరక్షణకు అందరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, హిందూ ఉత్సవ సమితి, రాంలీల కమిటీకి చెందిన పలువురు ప్రముఖులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కు షాక్... కాంగ్రెస్ లో చేరిక...

**యువ నేత నవీన్ యాదవ్ నే ఎమ్మెల్యేగా కోరుకుంటున్నా జూబ్లీ హిల్స్ ప్రజలు...**




**ఎర్రగడ్డ, అక్టోబర్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఎర్రగడ్డ డివిజన్ లో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ పట్ల ఆకర్షితులై ఎర్రగడ్డ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గజ్జల బాలకృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎర్రగడ్డ జనప్రియ హౌసింగ్ సొసైటీ లో జరిగిన సమావేశంలో నవీన్ యాదవ్ సమక్షంలో గజ్జల బాలకృష్ణ తో పాటు 15 మంది బీఆర్ ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాల పట్ల ఆకర్షితులై తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు, నవీన్ యాదవ్ లాంటి యువనేత ఎమ్మెల్యే గా ఉంటే జూబ్లీ హిల్స్ నియోజకవర్గం త్వరగా అభివృద్ధి చెందుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం లో శరవేగంగా రోడ్ల పనులు జరుగుతున్న తీరు అభినందనీయమని ఈ సందర్భంగా బాలకృష్ణ తెలిపారు. జనప్రియ హౌసింగ్ కాలనీ వాసులు మాట్లాడుతూ ఈసారి జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే గా నవీన్ యాదవ్ లాంటి యువనేతను గెలిపించుకోవాలని అన్నారు. యువ నేత ఆధ్వర్యంలోనే అభివృద్ధి జరుగుతోందని ఆశిస్తున్నట్లు జనప్రియ హౌసింగ్ కాలనీ వాసులు ఆశాభావం వ్యక్తం చేశారు..

# ఓసి సింహగర్జనతో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు బలమైన మద్దతు





**-జాతీయ కమిషన్ ఏర్పాటు డిమాండ్**
**- దుష్ప్రచారాన్ని తిప్పికొట్టే సంకల్పం**

**వరంగల్, అక్టోబర్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని అడ్డుకునేందుకు, వాటి పటిష్ట అమలుకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌తో ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య నాయకులు గట్టిగా ముందుకొచ్చారు. జనవరి నెలలో వరంగల్‌లో లక్ష మందితో "ఓసి సింహగర్జన - సమరభేరి" నిర్వహించనున్నట్లు వారు ప్రకటించారు.ఆదివారం వరంగల్‌లో ఓసి జెఏసి ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర ప్రతినిధుల సభకు రాష్ట్ర కన్వీనర్ గోప్ జైపాల్ రెడ్డి అధ్యక్షత వహించగా, ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి పోరాడి రాజ్యాంగబద్ధంగా సాధించుకున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై కొన్ని దుష్ట శక్తులు అసత్య ప్రచారాలు చేస్తూ, ఆయా కులాల్లోని ప్రజలను మభ్యపెడుతున్న కుట్రలను సాగనివ్వబోమని స్పష్టం చేశారు. సామాన్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఈ రిజర్వేషన్లపై రాజకీయ పబ్బం కోసం జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని కులాలకు రాజ్యాంగ పరంగా రిజర్వేషన్లు అమలవుతున్నాయని, ఓటు బ్యాంకు రాజకీయాల ప్రభావంతో ప్రతిభగల ఓసి లకు 75 ఏళ్లుగా విద్యా, ఉద్యోగాల్లో తీవ్ర నష్టం జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఓసి సంఘాల చేసిన అలుపెరుగని పోరాటాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ ద్వారా ఓసి పేదలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించిందని గుర్తుచేశారు. ఈ రిజర్వేషన్లను పటిష్టంగా అమలుచేయడానికి చట్టబద్ధత కలిగిన జాతీయ ఈడబ్ల్యూఎస్ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తాము ఏ రాజకీయ పార్టీలకు, ఏ కులాలకు, ఏ మతాలకు వ్యతిరేకం కాదని, అన్ని వర్గాలకు జనాభా దామాషా ప్రకారం, ఆర్థిక స్థితిగతుల ఆధారంగా సమన్యాయం జరగాలన్నదే తమ ధ్యేయమని రామారావు, జైపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఓసి లకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని, ఈడబ్ల్యూఎస్ ఆధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ఓసి పేదలకు వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. ఇదే డిమాండ్‌తో డిసెంబర్ నెలలో లక్ష మంది ఓసి సామాజిక వర్గీయులతో సమ్మక్క సారలమ్మ, వీర ఝాన్సీ లక్ష్మీబాయి ల పోరు గడ్డ వరంగల్‌లో రాష్ట్ర స్థాయి "ఓసి సింహగర్జన సభ" నిర్వహించి సమరభేరి మోగించనున్నట్లు వారు ప్రకటించారు. ఈ ప్రతినిధుల సభకు రాష్ట్రవ్యాప్తంగా రెడ్డి, వైశ్య, వెలమ, బ్రాహ్మణ, కమ్మ, మార్వాడి సంఘాల నాయకులు హాజరయ్యారు. బ్రాహ్మణ సంఘాల సమాఖ్య అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మ, "రెడ్డి సంఘం తెలంగాణ" రాష్ట్ర కన్వీనర్ బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చందుపట్ల నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల సంజీవ రెడ్డి, వైశ్య సంఘాల నేతలు దుబ్బా శ్రీనివాస్, తోట సురేష్, వంగేటి అశోక్, మాధవ్ శంకర్, వెలమ సంఘం నేతలు నడిపెల్లి వెంకటేశ్వర్ రావు, బోయినపల్లి పాపారావు, కమ్మ సంఘం నేతలు రాయపాటి వెంకటేశ్వర్ రావు, సత్యనారాయణ కలాని, మార్వాడి సంఘం నేతలు మందటి వేణుగోపాల్, మహిళా విభాగం నుంచి కంకణాల సరోజన, సంధ్యా రాణి, రాష్ట్ర నాయకులు రావుల నరింహా రెడ్డి, శశిధర్ రెడ్డి, కామిడి సతీష్ రెడ్డి, భూమ్ రెడ్డి, చకిలం రాజేశ్వర్ రావు, చల్లా రాంరెడ్డి, శ్రీనివాసా చారీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**సిద్దిపేట, అక్టోబర్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గజ్వేల్ మండలంలోని అహ్మదీపూర్ గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదివారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను ప్రత్యక్షంగా పరిశీలించిన ఆమె, అటెండెన్స్ రిజిస్టర్, ఓపీ రిజిస్టర్‌లను తనిఖీ చేశారు.మెడికల్ ఆఫీసర్ ప్రణయ్ రాజ్ సంతకాల్లో తేడాలు ఉండటంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గైర్హాజరు అయిన సిబ్బంది సంతకాలు చేసి జీతాలు తీసుకుంటున్నారని గుర్తించి, సంతకం చేసినవారిపై, సాలరీ బిల్ చేసినవారిపై చర్యలు తీసుకోవాలని డిఎంఅండ్‌డిఎచ్ఓకి ఫోన్ ద్వారా ఆదేశించారు. ఆసుపత్రిలో విధులు సక్రమంగా నిర్వహించకుంటే ఉపేక్షించేది లేదని ఆమె స్పష్టం చేశారు.

## నవీన్ యాదవ్ కు చాకలి ఐలమ్మ ముని మనవరాలు మద్దతు...



**యూసఫ్ గూడా, అక్టోబర్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)** తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ ముని మనుమరాలు చిట్యాల శ్వేత జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి సౌజన్యంగా శుభాకాంక్షలు తెలిపారు. సమాజానికి న్యాయం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ వారసత్వాన్ని కొనసాగిస్తూ చిట్యాల శ్వేత మాట్లాడుతూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తున్న యువ నాయకుడు నవీన్ యాదవ్ కు సంపూర్ణ మద్దతు ఇస్తుందనీ అన్నారు. ప్రజల కోసం నిజాయితీగా పనిచేసే నాయకుడు గెలవాలని తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ త్యాగస్ఫూర్తి మనందరికీ మార్గదర్శకమని, ఆమే బాటలోనే ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తాను అన్నారు.

# బిసి జేఏసి ఆధ్వర్యంలో నల్ల కండువాలతో భారీ ర్యాలీ



**కల్వకుర్తి, అక్టోబర్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**
తెలంగాణ రాష్ట్రంలో బీసీ లకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని కల్వకుర్తి బిసి జేఏసి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా బిసి జేఏసి నేతలు మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లు సాధించే వరకు ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని 42% రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చి బిసిలకు న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు మేకల రాజేందర్,సదానందం గౌడ్, పాయిల్ల గోపాల్,కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగీ ఆనంద్ కుమార్, కానుగుల జంగయ్య, రుక్కుల్ గౌడ్, పరశు రాములు, కృష్ణ గౌడ్,సురేష్ మోది, శ్రీనివాసులు, గణేష్ వెంకటేష్ ,వెంకటయ్య మరియు బీసీ కుల సంఘాల నాయకులు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో లో "సంఘటన సృజన్ అభియాన్" కార్యక్రమం..

### రంగారెడ్డి డిసిసి అధ్యక్ష పదవికి దరఖాస్తుల స్వీకరణ..



**అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 19 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండల తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తులిప్స్ గ్రాండ్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎ రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచనలతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఏమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్యనాయకుల తో "సంఘటన్ సృజన్ అభియాన్"కార్యక్రమం తుర్కయంజాల్ పరిధిలోని తులిప్స్ గ్రాండ్ హాల్ లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏఐసిసి అబ్జర్వర్ ఎంపి రాబర్ట్ బ్రూస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఇతర నాయకులు హాజరయ్యారు రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్ష పదవి కోసం దరఖాస్తులను స్వీకరించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల మున్సిపల్ నాయకులతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ లు మాజీ ప్రజా ప్రతినిధులు..సీనియర్ నాయకులు పాల్గొన్నారు..

## అభివృద్ధి అడ్డుకుంటే ఊరుకోం

### - ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని, అక్టోబర్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రామగుండం నగర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ స్పష్టం చేశారు. గోదావరిఖని బస్టాండ్ సమీపంలో కొత్తగా నిర్మించిన వ్యాపార సంస్థలను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.గతంలో ఇబ్బడి మబ్బడిగా ఉన్న వ్యాపార సంస్థలను తొలగించి, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. అభివృద్ధిని అడ్డుకునే కుట్రలు ఎంత జరిగినా ఊరుకోబోమని హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులతో సంప్రదించి, ఎవరిని బాధ పెట్టకుండా అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.ప్రధాన చౌరస్తాలో ప్రత్యేక వ్యాపార సముదాయాలు, విశాల రహదారులు, ఓల్డ్ అశోక్ వద్ద కాంప్లెక్స్, పాత మున్సిపల్ ఆఫీస్ వద్ద సముదాయం, ఫైవింక్లైన్ ఏరియా, తిలక్ నగర్‌లో నిర్మాణాలు జరుగుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.




# ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర మహాసభలకు వెళ్లిన దళ్ సభ్యులు

**దేవరకొండ అక్టోబర్ 19. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
తెలంగాణ రాష్ట్ర ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ 11వ రాష్ట్ర మహాసభలకు నల్గొండ జిల్లా నుండి దళ్ నేతలు భారీగా తరలి వెళ్లడం జరిగింది, బాబాసాహెబ్ అంబేద్కర్అంబేద్కర్ చేత స్థాపించబడిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర మహాసభలకు నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం నుండి దళ్ సభ్యులు కొండమల్లేపల్లి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి తనంతరం హైదరాబాదులోని శాంతి చక్ర సమావేశ కార్యాలయానికి తరలి వెళ్ళినారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళిత రత్న డా.బుర్రి వెంకన్న మాట్లాడుతూ ఈ పవిత్రమైన గొప్ప



సంస్థను ప్రతి ఇంట్లో ఒక దళ్ సభ్యుని తయారు చేయాలని గ్రామాలు మండలాలు జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా బాబాసాహెబ్ ఆశించిన విధంగా ప్రతి ఇంటికి ఒక సైనికులు తయారుచేసి మన భారత రాజ్యాంగాన్ని మన హక్కులను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో దేవరకొండ న్యాయ అడ్వకేట్ గుండ్ల వల్ల యాదగిరి నక్క వెంకటేష్.ఆ సంఘం నియోజకవర్గ కన్వీనర్ జిల్లా రాములు,భూతం వెంకటయ్య. నియోజకవర్గ ఉపాధ్యక్షులు కన్యపాక సజీవ కొండపల్లి మండల కన్వీనర్ మేదరి ప్రసాద్. గుడిపల్లి మండల కన్వీనర్ దారమళ్ళ లాజర్ పీఏ పల్లి మండల కన్వీనర్ అందుగుల నాగరాజు ఉపాధ్యక్షుల. వద్దిపట్ల చేపూరి లక్ష్మయ్య. మహిళా సభ్యురాలు జిల్లా అంజలి అందుగుల పరుశురాం. ఎర్ర . అంజి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ లో వడ్డేరలకు అన్యాయం

### దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఇరగదిండ్ల కృష్ణ.

**దేవరకొండ అక్టోబర్ 19. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేవకన్ నియోజకవర్గం అధ్యక్షులు ఇరగదిండ్ల కృష్ణ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ లో వడ్డెర కులానికి సంబంధించిన చాలా దీనమైన స్థితిలో జీవనం సాగిస్తున్నారని కాబట్టి మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో వడ్డెర కులాన్ని అన్ని విధాల ఆదుకుంటామని బహిరంగ సభలలో హామీ ఇచ్చారు. వడ్డెర కులస్తులు పెద్దపెద్ద బండరాళ్లు కొట్టుకుంటూ పెద్ద పెద్ద క్వారీలలో భార్య భర్తలు వారి పిల్లలు పనులు చేసుకుంటూ పెద్దపెద్ద బ్లాస్టింగ్ చేసినప్పుడు అనుకోకుండా చాలామంది కాళ్లు చేతులు విరిగిపోయి ప్రాణాలు కోల్పోతున్నారని, అలాగే కాంట్రాక్టు పనులు



చేసుకుంటున్నటువంటి వీరికి 50 లక్షల వరకు గవర్నమెంట్ టెండర్లలో వన్ పర్సెంట్ ఈఎండి లేకుండా జీవో రిలీజ్ చేశారు అలాగే 20 లక్షల వరకు టెండర్ పనులలో నామినేటెడ్ పద్ధతి ప్రకారం కేటాయించడం జరుగుచున్నది వీరు కాంట్రాక్టు సర్టిఫికెట్ తీసుకోవటానికి 50 లక్షల వరకు ఎటువంటి బ్యాంకు ఫబాల్వేన్సీ లేకుండా జీవో రిలీజ్ చేశారు .మరియు తెలంగాణ ప్రభుత్వం ఇక్కడ అమలు చేయడం లేదు వడ్డెర కులం అంటేనే తెలంగాణలో ప్రభుత్వం చిన్న చూపు చూస్తుంది కాబట్టి ఆంధ్రప్రదేశ్లో మా కులానికి చేస్తున్నటువంటి ఈ యొక్క మంచి కార్యక్రమాలు తెలంగాణలో కూడా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాకు అన్ని విధాల జీవోలో రిలీజ్ చేసి మమ్మల్ని ఆదుకోవాలని అలాగే తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అధ్యక్షులు శివరాత్రి ఆయిల్ మల్లు కి కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను ఇట్లు నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం వడ్డెర సంఘం అధ్యక్షులు ఇరగ దిండ్ల కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు మా యొక్క డిమాండ్లను వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు అలాగే తెలంగాణ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# సివిల్ హాస్పిటల్‌లో లయన్స్ క్లబ్ అన్నప్రసాద వితరణ

**కరీంనగర్, అక్టోబర్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో, కీ.శే. బోనగిరి రాజమహేందర్ రావు జ్ఞాపకార్థంగా సివిల్ హాస్పిటల్ ఆవరణలో 150 మందికి అన్నప్రసాద వితరణ చేశారు. క్లబ్ అధ్యక్షులు లయన్ ననువాల గిరిధర్ రావు మాట్లాడుతూ, సభ్యుల పుట్టినరోజులు, పెళ్లిరోజుల



సందర్భంగా అవసరార్థులకు సేవ చేయడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ లయన్ రావికంటి కృష్ణ కిషోర్, కార్యదర్శి లయన్ పాశం నర్సింహా రెడ్డి, కోశాధికారి లయన్ డా. కుంబోజు రమేష్, ఎల్‌సీఐఎఫ్ కోఆర్డినేటర్ లయన్ మానువాడ శంకర్, వైస్ ప్రెసిడెంట్లు, డైరెక్టర్లు, లేడీ లయన్స్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్రా డ్రోమ్ శిఖరంపై జాతీయ జెండా

## అచ్చంపేట ఎమ్మెల్యే దంపతుల ఫోటో ప్రదర్శన




**అమ్రాబాద్, అక్టోబర్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలం చిట్లగుంటకు చెందిన గిరిజన విద్యార్థి మూడవత్ జయరాం నేపాల్ సరిహద్దులోని 19,800 అడుగుల ఎత్తున్న కబ్రా డ్రోమ్ పర్వతాన్ని అవరోధించి ఘనత సాధించాడు. రాబిన్ స్కూల్ ఆధ్వర్యంలో డార్జిలింగ్‌లో శిక్షణ పొందిన జయరాం, అక్టోబర్ 17న నేపాల్‌లోని గోచల ప్రాంతం నుంచి శిఖరారోహణ పూర్తి చేశాడు. గతంలో 2023లో 17,500 అడుగుల ఎత్తున్న ఏఎల్‌డీ 22 సికం పర్వతాన్ని కూడా జయరాం విజయవంతంగా అధిరోహించాడు. ఈ సాహసయాత్రలకు వాయమ విద్యా కళాశాల యాజమాన్యం, హైదరాబాద్ దోమలగూడ సంస్థలు, అచ్చంపేట శాసనసభ్యుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మద్దతు అందించారు.కబ్రా డ్రోమ్ శిఖరంపై జయరాం జాతీయ జెండాను ఎగురవేసిన సందర్భంగా, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతుల ఫోటోను అక్కడ ప్రదర్శించడం విశేషంగా నిలిచింది.

# గాంధీ భవన్ లో డిసిసి అధ్యక్షులుల దరఖాస్తుల సమర్పణ



**కడ్తాల్, అక్టోబర్ 19 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుల నియామకం దరఖాస్తుల ఫారాలు గాంధీ భవన్ లో ఇవ్వడం గాంధీభవన్ లో జరిగింది. ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ ముదిరాజ్ మరియు మాడుగుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి, అమన్ గల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్, కడ్తాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్ బిచ్యా నాయక్, మున్సిపల్ మున్సిపల్ అధ్యక్షులు మానయ్య, పిఎసిఎస్ నెంబర్ వెంకటేష్, కిసాన్ సెల్ కడ్తాల్ మండల్ అధ్యక్షులు బాలరాజ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చదరంగం ఆటతో మేధాశక్తి పెరుగుతుంది

## - గంప వెంకట్



చెస్ గేమ్ ను ప్రారంభిస్తున్న గంప వెంకట్

**కరీంనగర్, అక్టోబర్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చదరంగం ఆట ద్వారా మేధాశక్తితో పాటు ఏకాగ్రత పెరుగుతుందని వెంకట్ ఫౌండేషన్ అధినేత గంప వెంకట్, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ అభిప్రాయపడ్డారు. ఆదివారం భగత్ నగర్‌లోని జీనియస్ చెస్ అకాడమీ నిర్వహించిన అండర్-14 జిల్లా స్థాయి చదరంగం పోటీలను ప్రారంభించి, మొదటి ఎత్తు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పిల్లలు సెల్‌ఫోన్, టీవీలకు దూరంగా ఉండేందుకు తల్లిదండ్రులు చదరంగం ఆటను ప్రోత్సహించాలని సూచించారు. పోటీల్లో విజేతలైన బాలబాలికలలో ఐదుగురు చొప్పున ఉమ్మడి జిల్లాకు ఎంపిక చేయనున్నట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్ తెలిపారు. విజేతలకు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో చెస్ అకాడమీ ఫౌండర్ కంకటి అనూప్ కుమార్, భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకుడు అక్కినపల్లి నాగరాజు, డెమొక్రటిక్ చెస్ డెవలప్మెంట్ కార్యదర్శులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఆర్బిటర్లు, వివిధ పాఠశాలల క్రీడాకారులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

## -ఎమ్మెల్యే నారాయణరెడ్డి



**కల్వకుర్తి, అక్టోబర్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అంధకారాన్ని పారద్రోలే మహా పర్వదినమైన దీపావళి సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గం మరియు పరిసర ప్రాంత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. ప్రతి ఇంట్లో ఆనందం, శాంతి, ఐక్యత, అభివృద్ధి వెలుగులు విరజిల్లాలని ఆకాంక్షించిన ఆయన, ప్రజలంతా ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ పండుగ కల్వకుర్తికి మరింత వెలుగులు తెచ్చేలా, అభివృద్ధి పథంలో ముందుకు నడిపేలా మారాలని ఆశిస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కుటుంబ సభ్యులతో కలసి పర్వదినాన్ని సురక్షితంగా జరుపుకోవాలని, పిల్లలు టపాసులు కాల్చే సమయంలో తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

## ఖో ఖో పోటీల్లో విశేష స్పందన



**కరీంనగర్, అక్టోబర్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుందని, నిత్య శిక్షణతో అంతర్జాతీయ స్థాయికి ఎదగవచ్చని జిల్లా ఖో ఖో సంఘ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి సీనియర్ ఖో ఖో పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, క్రీడాకారులను పరిచయం చేసి పోటీలను ప్రారంభించారు. కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల నుంచి 225 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో 20 మంది మహిళలు, 20 మంది పురుషులు రాష్ట్ర స్థాయి శిక్షణ శిబిరానికి ఎంపికయ్యారు. జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్, ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై మహేందర్ రావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, కోశాధికారి చిట్టి తిరుపతిరెడ్డి, ఇతర జిల్లా ప్రతినిధులు, అంతర్జాతీయ ఖో ఖో క్రీడాకారులు, కోచ్‌లు, ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# బీసీ ఉద్యమం కొనసాగుతుంది

## - వలస సుభాష్ చంద్రబోస్



**హుస్నాబాద్, అక్టోబర్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
"బీసీ ఉద్యమం ఒక్కరోజు బందుతో ముగియదు, ఇంకా మిగిలి ఉంది" అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, బీసీ బంద్ చారిత్రక విజయాన్ని గుర్తుచేశారు. తెలంగాణ వ్యాప్తంగా బంద్‌కు మద్దతుగా వ్యాపార సంస్థలు మూసివేసి, ప్రజలు రోడ్లపైకి వచ్చి పోరాటానికి బలాన్నిచ్చారని, వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. 42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు బీసీ సమాజం అలుపెరుగని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 23న హైదరాబాదులో రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బంద్‌లో పాల్గొన్న వ్యాపారవేత్తలు, కార్మికులు, విద్యాసంస్థలు, బహుజన బిడ్డలు లాభాపేక్షను పక్కన పెట్టి సామాజిక బాధ్యతను నిరూపించారని ప్రశంసించారు. పోలీస్ సిబ్బందికి, విలేకరులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, రేపటి దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# యూసుఫ్ గూడాలో బిఆర్ఎస్ విస్తృత ప్రచారం

**యూసుఫ్ గూడా, అక్టోబర్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యూసఫ్ గూడా లోని వివిధ కాలనీలో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ను గెలిపించాలని కోరుతూ బిఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రలను పంపిణీ చేశారు. యూసఫ్ గూడ డివిజన్ లోని లక్ష్మీ నరసింహ నగర్ (ఎల్ ఎన్ నగర్), శ్రీకృష్ణ నగర్ తదితర కాలనీలలో ఇంటింటి ప్రచారం చేస్తూ మాగంటి సునీత ను గెలిపించాల్సిందిగా ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో బి ఆర్ ఎస్ కార్యకర్తలు వీణవంక కిరణ్ కుమార్, ఆశిష్ కుమార్ యాదవ్, వాసాల వెంకటేశ్వర్లు, నల్ల మాస ధనంజయ, పర్వత సతీష్ కుమార్, కాసెట్టి భానుప్రతాప్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంఘం సమావేశం



**దేవరకొండ అక్టోబర్ 19. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేవరకొండ పట్టణంలో స్థానిక కోదండ రామాలయంలో బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కుర్మేటీ రవిప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో మాస వారి సమావేశం నిర్వహించారు. సమావేశంలో అధ్యక్షులు వారు మాట్లాడుతూ దీపావళి పండుగను అందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని బాణాసంచా కాల్చేటప్పుడు జాగ్రత్తలు వహించాలని నియోజకవర్గం ప్రజలను కోరారు .చీకటి నుంచి వెలుగు లను ఇచ్చేది దీపావళి దీపాలు వెలిగించి పండుగ జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సురభి కృష్ణమూర్తి శర్మ , ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ శర్మ ,మీడియా కార్యదర్శి గాదె గిరిధర్ రావు, సభ్యులు చింతలపల్లి వెంకటేశ్వర శర్మ , గంపా ప్రవీణ్ కుమార్, సంబరాజు వెంకట్రావు, నెమలి పురి వెంకట్ ,మీడియా హరహరి రావు ,సమన్వయకర్త వైద్యుల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం







**దేవరకొండ అక్టోబర్ 19. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) దేవరకొండ నుంచి ఎన్ఎస్-ఎస్ యూనిట్లు I & II విభాగాల ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం మూడవ రోజులో భాగంగా ముదిగొండ గ్రామపంచాయతీ ఆఫీసు పరిసర ప్రాంతంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఆ తరువాత ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎడ్యుకేషన్ సంబంధించి ఇంటింటి సర్వే చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఎన్ఎస్ఎస్ అధికారులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# అధ్వానంగా అమలకుర్తి హుజురాబాద్ రహదారి




**హుస్నాబాద్, అక్టోబర్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సైదాపూర్ మండలంలోని అమలకుర్తి గ్రామం నుంచి హుజురాబాద్‌కు వెళ్లే రహదారి పరిస్థితి దారుణంగా ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నా, సంబంధిత అధికారులు స్పందించకపోవడం బాధాకరమని వారు పేర్కొన్నారు. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు, రహదారి సమస్యను తక్షణమే పరిష్కరించాలని, మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రక్షిత దీపావళి కోసం కరీంనగర్ పోలీసుల మార్గదర్శకాలు



**కరీంనగర్, అక్టోబర్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాబోయే దీపావళి పండుగను సురక్షితంగా, ప్రశాంతంగా జరుపుకోవాలన్న లక్ష్యంతో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సమగ్ర భద్రతా మార్గదర్శకాలు జారీ చేశారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం (ఐ.పి.ఎస్) నేతృత్వంలో శనివారంనాడు ఈ సూచనలు ప్రజలకు అందించారు.బాణసంచా వాడకంలో లైసెన్స్ పొందిన విక్రేతల నుంచే కొనుగోలు చేయాలని, బహిరంగ ప్రదేశాల్లోనే కాల్చాలని, పిల్లలు పెద్దల పర్యవేక్షణలోనే పాల్గొనాలని సూచించారు. మండని క్రాకర్లను తిరిగి వెలిగించకుండా, నీటిలో నానబెట్టి పారవేయాలని హెచ్చరించారు. ఇళ్ల లోపల, టెర్రస్‌లపై పటాకులు కాల్చడం నిషేధించబడిందని తెలిపారు. దియాలు, విద్యుత్ అలంకరణల విషయంలో మండని ఉపరితలాలపై మాత్రమే ఉంచాలని, కర్టెన్లు, కాగితపు అలంకరణలకు దూరంగా ఉండాలని సూచించారు. నిశ్శబ్ద మండలాల్లో పటాకులు పేల్చడం పూర్తిగా నిషేధించబడిందని, గ్రీన్ క్రాకర్లను ప్రోత్సహించాలని పౌరులకు విజ్ఞప్తి చేశారు .అత్యవసర పరిస్థితుల్లో 100 (పోలీసు), 101 (ఫైర్), 112 (ఈఆర్ఎస్ఎస్) నంబర్లకు సంప్రదించాలని సూచించారు. పౌరుల సహకారంతో దీపావళిని సురక్షితంగా జరుపుకోవాలని కమిషనర్ గౌష్ ఆలం కోరారు.

## కర్తవ్య భవన్‌లోకి కేంద్ర మంత్రి బండి సంజయ్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు తన శాఖ కార్యాలయాన్ని కర్తవ్య భవన్‌లోకి మార్చారు. సెంట్రల్ విస్టా రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన "కామన్ సెంట్రల్ సచివాలయం" భవనాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత ఆగస్టు 6న ప్రారంభించిన విషయం తెలిసిందే. సుమారు 1.5 లక్షల చదరపు మీటర్ల ప్లింట్ ఏరియాతో, రెండు బేస్‌మెంట్‌లు, ఏడు అంతస్తులతో నిర్మితమైన ఈ భవనంలో ఇప్పటికే హోం మంత్రి అమిత్ షా, సహాయ మంత్రి నిత్యానందరాయ్ కార్యాలయాలు స్థిరపడ్డాయి. దీపావళి సందర్భంగా శుభ ముహూర్తాన్ని పురస్కరించుకుని, బండి సంజయ్ వేద మంత్రోచ్చారణల మధ్య కర్తవ్య భవన్‌లోకి అడుగుపెట్టి, తన కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తనకు కేటాయించిన సీట్లో ఆశీనులయ్యారు.

## ఎన్ టి ఏ కార్యదర్శికి సన్మానం.



**తనకల్లు అక్టోబర్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తనకల్లు మండల కేంద్రానికి చెందిన నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి. శివశంకర్ కు ఆదివారం ఉమ్మడి అనంతపురం జిల్లాలో నోబెల్ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు అధ్యక్షులు కార్యదర్శులు ఉమ్మడి జిల్లాకు సంబంధించిన ఉపాధ్యాయులు అనంతపురం ఎన్జీవో హోం లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. దీపావళి కానుకగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ కూటమి ప్రభుత్వం అందించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయులు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## తెలంగాణ బంధు ఎవరికోసం?

### రంగుల కలయికలో అర్థం కాని నిరసన - ప్రజాస్వామ్యంపై ప్రశ్నలు




తెలంగాణ మరోసారి బంద్ రాజకీయాల మంటల్లో మునిగిపోయింది. బీసీ రిజర్వేషన్ల అంశం చుట్టూ మొదలైన ఈ బంద్, రాష్ట్ర రాజకీయ రంగంలో కొత్త దృశ్యాన్ని ఆవిష్కరించింది. గులాబీ, కాషాయం, ఎర్ర, చేతి ం నాలుగు రంగుల జెండాలు ఒకే వేదికపై ఎగురుతూ ప్రజల కళ్లను ఆకర్షించాయి. ఇది రాజకీయ చరిత్రలో అరుదైన పరిణామం అయినప్పటికీ, ఆ రంగుల కలయిక వెనుక దాగి ఉన్న ఉద్దేశం మాత్రం ప్రజలకు స్పష్టంగా అర్థం కాలేదు. బంద్ అంటే సాధారణంగా ప్రజల సమస్యలపై ఉమ్మడిగా వ్యక్తమయ్యే నిరసన. కానీ ఈసారి ప్రజల మద్దతు కంటే రాజకీయ మసకబారిన లెక్కలు ఎక్కువగా కనిపించాయి. అసలు ఈ నిరసన ఎవరిపై? న్యాయవ్యవస్థపైనా? లేక రాజకీయ ప్రత్యర్థులపైనా? లేక ప్రజల పేరుతో రాజకీయ ప్రదర్శనకేనా? అనే ప్రశ్న ప్రజల్లో గందరగోళాన్ని రేపింది. న్యాయవ్యవస్థ తీర్పులపై ఆగ్రహం వ్యక్తం చేయడం చట్టబద్ధమైన హక్కు. కానీ వీధుల్లోకి వచ్చి కోర్టులపై నిరసన వ్యక్తం చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. న్యాయమూర్తుల తీర్పులు అందరికీ నచ్చవు. అందుకే చట్టం సమీక్ష, అప్పీల్, పునఃపరిశీలన వంటి మార్గాలను ఇచ్చింది. అవి వదిలి రోడ్లపైకి రావడం న్యాయపరమైన నమ్మకాన్ని దెబ్బతీయొచ్చు. ప్రజాస్వామ్యంలో కోర్టులు చివరి ఆశ్రయం. ఆ ఆశ్రయాన్ని కదిలించే ప్రయత్నం ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగిస్తుంది.రాజకీయ పరంగా చూస్తే, ఈ బంద్ వేదికగా అన్ని రంగుల పార్టీలు ఒకే జెండా కింద నిలిచాయి. అధికార పార్టీకి వ్యతిరేకంగా ఒక్కటైన ఈ రంగులు ప్రజల కోసమా? లేక తమ రాజకీయ లెక్కల కోసమా? అనే సందేహం తీరలేదు. ప్రజల సమస్యలను పక్కనపెట్టి, రాజకీయంగా దూసుకెళ్లాలనే ఉద్దేశం మాత్రమే స్పష్టంగా కనిపించింది. ఇక ప్రజల పరంగా చూస్తే, ఈ బంద్ వారికీ భారం మాత్రమే. రోజువారీ కూలీలు, ఆటో డ్రైవర్లు, చిన్న వ్యాపారులు, రైతులు వీరంతా ఈ బంద్ భారాన్ని మోయాల్సివచ్చింది. ఒక్కరోజు పని ఆగిపోతే కడుపు నిండదు. బంద్ ముగిసిన తర్వాత రాజకీయ నాయకులు మీడియా ముందర విజయోత్సవాలు చేసుకుంటారు. కానీ ప్రజల జీవనోపాధి సమస్య మాత్రం అలాగే మిగిలిపోతుంది.ప్రజల పేరుతో జరిగే ప్రతి బంద్ చివరికి ప్రజలకే మేలు చేకూర్చాలి. లేకపోతే అది బంద్ కాదు - ప్రజలపై బంధనం. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే రాజకీయ బంద్‌ల కంటే, ప్రజాస్వామ్యాన్ని బలపరిచే ప్రజా పోరాటాలే రాజకీయాల నిజమైన గమ్యం కావాలి.

**వ్యాసకర్త**

గంగవరం రామకృష్ణారెడ్డి
(ప్రధాన కార్యదర్శి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ - TWJF, వనపర్తి జిల్లా)



## ఐకెపి హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### - ఏఐటీయూసీ, సిపిఐ నేతల డిమాండ్

**కరీంనగర్, అక్టోబర్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్రవ్యాప్తంగా ఐకెపి కోఆపరేటివ్ సొసైటీ సెంటర్లలో పనిచేస్తున్న హమాలీ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి, ఒకే రకమైన కూలీ రేట్లు అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాల్ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కరీంనగర్ నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో జరిగిన జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హమాలీలు సంవత్సరానికి రెండు సార్లు మాత్రమే పని చేసే పరిస్థితుల్లో, తక్కువ కూలీలతో కుటుంబాలను పోషిస్తూ రైతులకు, ప్రభుత్వానికి మేలు చేస్తున్నారని బాల్ రాజు పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల




ధరలు పెరుగుతున్నా, హమాలీల కూలీ రేట్లు పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. త్రాగునీరు, మెడికల్ కిట్లు, టెంట్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రతి హమాలీకి తహసీల్దార్ ద్వారా గుర్తింపు కార్డు ఇవ్వాలని, ప్రమాదాల సందర్భంలో ప్రభుత్వమే చికిత్స ఖర్చులు భరించాలని, హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు.సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సిపిఐ అండగా ఉంటుందని, స్థానిక కార్మికుల పనిని భద్రపరచాలని, ఇతర రాష్ట్రాల కార్మికులకు పని కల్పించకూడదని స్పష్టం చేశారు. ఎర్రజెండా మాత్రమే కార్మికులకు భరోసా కల్పిస్తుందని, ప్రభుత్వాలపై పోరాటాలు కొనసాగుతాయని తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కటికరెడ్డి బుచన్న యాదవ్ మాట్లాడుతూ, వేలాది హమాలీలు అసంఘటిత రంగంలో పని చేస్తున్నారని, పని భద్రత లేక, కూలీ పెంపు లేక తీవ్ర దుస్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి హమాలీలకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నెల్లి రాజేశం, ప్రధాన కార్యదర్శి బుచన్న యాదవ్, సహాయ కార్యదర్శి పిట్టల సమ్మయ్య, ఇతర జిల్లా నాయకులు పాల్గొన్నారు.